పూర్వ విద్యార్థుల కలయిక



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాలజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987- 88 లో 10వ తరగతి చదివిన విద్యార్థిని,విద్యార్థులు సోమవారం కలయికతో ఆనందోత్సవాన్ని జరుపు కున్నారు. అనంతరం ఈ సమయంలో కొంత మంది విద్యార్థిని విద్యార్థులు మృతి చెందడంతో వారి మృతికి సంతాపం తెలి పారు. మిగతావారు కూడా ఆనం దోత్సవముగా ఉండాలని కొందరు యాక్టర్లు. కొందరు డాక్టర్లు. కొందరు పోలీస్ మరికొందరు. వివిధ వృత్తులలో కొనసాగుతున్నట్లు వారి వారి అభిప్రాయాలను కొని ఆడారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

1

మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ యాదవ్



మిడ్జిల్ : కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించడంలో ముందు వరుసలో ఉంటానని వచ్చే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం జడ్చర్ల పట్టణంల జనంపల్లి దుశ్యంత్ రెడ్డి అధ్యక్షుని నియామక పత్రాన్ని అందజేశారు.జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డికి తెలంగాణా రాష్ట యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ సేనా రెడ్డికీ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు యాదవులకు యువజన కాంగ్రెస్ నాయకులకుహృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

ఎన్నికల యుద్ధం... పార్టీలు సిద్ధం

- కందనూలులో పూరించిన రాజకీయ శంఖారావం
- బీఆర్ఎస్, బీఎస్పీ జతకట్టే అవకాశం
- బరీలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- బీజేపి నుంచి పోతుగంటి భరత్ ప్రసాద్
- కాంగ్రెస్ నుంచి మల్లుకే అవకాశం



ఎస్సీ రిజర్వుడు నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గంలో ఈసారి రాజకీయాలు రసవతరం కానున్నాయి. మరో వారం రోజుల్లో నోటిఫికేషన్ రానుండటంతో పార్టీలన్నీ యుద్ధానికి సిద్ధమౌతున్నాయి. బీజేపీ నుంచి కల్వకుర్తి జడ్పీటీసీ పోతుగంటి భరత ప్రసాద్‌ను ఇప్పటికే ఆపార్టీ ప్రకటించింది. కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపి మల్లురవికి అవకాశం ఇస్తారే చర్చ జరుగుతోంది. ఇక బీఆర్ఎస్, బీఎస్పీలు జత కట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే.. ఇక్కడి నుంచి బీఎస్పీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బరిలో నిలిచే అవకాశాలు ఉన్నట్లు సమాచారం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

బీజేపీ నుంచి ఎంపీ రాములు కుమారుడు పి. భరత్ ప్రసాద్‌కు టికెట్ ప్రకటించారు. ఇక్కడి నుంచి టికెట్ ఆశించిన బంగారు శ్రుతి కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి పోటీ పడుతున్నారు. ఇతనిపై స్థానికేతరుడు అంటూ కాంగ్రెస్‌లో కొందరు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పోటీ పడుతున్నారు. ఇక 10 ఏండ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు ఇక్కడి నుంచి పోటీ చేయడానికి నాయకులు కరువయ్యారు.ఎలాగైనా కాంగ్రెస్‌ను కట్టడి చేయడానికి బీఆర్ఎస్‌తో జత కట్టాలన్న యోచనలో పార్టీ అదిష్టానం వ్యూహం పన్నుతోంది. బీఎస్పీతో జతకట్టడంలోనే పార్టీ ఓటమిని అంగీకరించినట్లనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా బీఎస్పీ, బీఆర్ఎస్ మధ్య పొత్తుకుదిరితే... ఇక్కడ త్రిముఖ పోటీ ఉంటుంది.

ఇక్కడ సామాజిక పరంగా చూస్తే...ఎస్సీలు అధికంగా ఉంటారు. అందుకే అలంపూర్, అచ్చంపేటను ఎస్సీ రిజర్వుడుగా చేశారు. అచ్చంపేట, నాగర్ కర్నూల్‌లోనూ... మాల మాదిగలు అధికంగా ఉన్నారు. ఇక్కడి నుండే ఎంఆర్‌పీఎస్ ఉద్యమాలు బలంగా జరి గాయి. మాదిగల తర్వాత బీసీలలో తెలుగు, గౌడ్, కుర్వ సామాజిక వర్గాలు బలంగా ఉంటాయి. ఎస్సీ నియోజ కవర్గమైనా నాగర్‌కర్నూల్‌లో ఈసారి స్థానిక నినాధం బలంగా పనిచేస్తుందనే ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే కాంగ్రెస్ నుంచి బరిలో ఉంటామని చెబుతున్నా మల్లు రవికి గడ్డు కాలమేనని చెప్పవచ్చు. ఏడు నియోజకవర్గాలలో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే కాంగ్రెస్ ఖాతాలో ఉన్నాయి. మిగితా రెండు బీ ఆ ం ్ ఎ స్ చేక్కించుకున్నది. ఇప్పుడు జరిగే ఎ న్ని క ల లో ఫ లి తా లం తారుమారు అయ్యే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బీఎస్పీ వైపు మల్లడం కష్టమేనని నిపుణులు చెబుతున్నారు. చిత్తశుద్ధితో పనిచేయకపోతే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఎస్పీలు గల్లంతు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీజేపీ మాత్రం గత ఎన్నికల కంటే ఓటు బ్యాంకు ఘోరంగా పడిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. మిత్ర పక్షాలవుతున్న బీఆర్ఎస్, బీఎస్పీలు, బీజేపీల పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నట్లు కనిపించడం లేదు.

చెరువులో మోటర్లు వేసిన వ్యక్తులపై చర్య తీసుకోండి

- ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోర్ కృష్ణయ్య



నవతెలంగాణ-గండీడ్

చెరువులో మోటర్లు వేసిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోర్ కృష్ణయ్య అన్నారు. మోటర్లు వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోర్ కృష్ణయ్య సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పగిడ్యాల్ గ్రామ చెరువులో అక్రమంగా బోరు మోటర్లు వేసి రెండు మూడు కిలోమీటర్ల మేర నీటిని వాడుకుంటున్నారని తెలిపారు. తద్వారా వేసవి కాలంలో పశువులకు తాగడానికి నీరు లేకుండా పోతుం దన్నారు. మోటర్లు వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసు కోవాలన్నారు.అనంతరంతహసీల్దార్ నాగలక్ష్మికి మెమోరండం అందించారు. కార్యక్రమంలో పగిడ్యాల్ గ్రామఎంపీటీసీ నీరెటి కృష్ణయ్య ,హస్నాబాద్ వెంకటయ్య కృష్ణయ్య కావలి కృష్ణయ్య,కావాలి అంజి,తోక కృష్ణయ్య,కర్రె బచ్చప్ప,రాములు బోరు పెద్ద కృష్ణయ్య, బాబు,చెంచు తిరుమలయ్య,కుమ్మరి నర్సింలు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పోలీసు వ్యవస్థతోనే ప్రజలలో గౌరవం

- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నాణ్యమైన పోలీస్ వ్యవస్థతో జిల్లా ప్రజలలో పోలీసులకు గౌరవం మరింత పెంచే విధంగా కృషిచేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యలములో ప్రజా పిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీ తెలియజేసి అర్జిలను ఇచ్చారు. జిల్లా ఎస్పీ సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు.సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహబావంగా మేసులు కోవాలని తెలిపారు, శాంతి భద్రతలను విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలు ంటాయని సూచించారు. పోలీసుల సహాయం కావాలనుకున్నా వారు పోలీసు స్టేషన్ లో నిర్భయంగా ధరాఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని ద్రుష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కరాటే చాంపియన్ షిప్ లో విద్యార్థుల ప్రతిభ



మహబూబ్ నగర్ : హైదరాబాద్ లోని యూసుఫ్ గూడ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కరాటేడూ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్ షిప్ లో డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ స్పోర్ట్స్ విద్యార్థులు ప్రతిభచాటినట్లు డ్రాగన్ షోటోకాన్ ఆర్గన్ అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ ఎస్కే.మోసీన్ తెలిపారు . పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో కుమితే విభాగంలో బాలికలు ఐషా తస్లీం , షాఫియ తస్లీంలు మెరుగైన ప్రతిభ కనబనబరిచి బంగారు పతకాలు సాధించి త్వరలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అదే విదంగా ఆయా విభాగంలో పి.మనోవికాస్, కె.గాయత్రి మూడోస్థానంలో నిలిచి కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ జయశేఖర్, కురుమూర్తి, నారాయణ, జెట్టి రామస్వామి, చెన్నయ్య, నీలయ్య, బీసీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ స్పోర్ట్ ఫౌండర్ సాలంటిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, కరాటే మాస్టర్లు మోసీన్, ఫహిం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాదించాలని ఆకాంక్షించారు.

10న బీసీ జన గర్జన మహాసభ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈ నెల 10వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరుగు బీసీ జన గర్జన మహాసభను విజయవంతం చేయాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. సోమవారం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బీసీ జన గర్జన మహాసభ పోస్టరును కుల సంఘ పెద్దలు అందరూ కలిసి బీసీ సమాజ్ కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్ర మంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, మార్కె ట్ కమిటీ మాజీ డైరెక్టర్ డీకే. నాయి, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న,మహబూబ్ నగర్ రజక సంఘం అధ్యక్షుడు దుర్గేష్, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ శేఖర్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. సత్యం,రజక సంఘ నాయకుడు సాయిలు, బీసీ సమాజ్ సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో మాట ఇచ్చాం నెరవేరుస్తున్నాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎన్నికల సందర్భంగా మాట ఇచ్చాము ఆ మాట ప్రకారం అన్ని నెరవేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పాలమూర్ న్యాయయాత్ర లో భాగంగా కోటకదిర లో జరిగిన సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. 6 గ్యారెంటీలలో భాగంగా 48 గంటలలోనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్యశ్రీ పేరుతో ప్రభుత్వ , ప్రైవేటు హస్పిటల్ ల్లో పది లక్షల వరకు ఉచిత వైద్యం, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్ అందిస్తున్నం, ఈ నెల పదకొండో తారీకు నుంచి ఇందిరమ్మ ఇల్లు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ పోతున్నామని ఆయన తెలిపారు. ఇదే కాదు నిరుద్యోగులకు మూడు నెలల కాలంలోనే 35 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఈ రోజు కూడా ఐదు వేల మంది నిరుద్యోగులకు గౌరవ ముఖ్యమంత్రి అందిస్తున్నారని ఆయన తెలిపారు. కొన్ని రోజుల క్రితం ప్రజాపాలన పేరుతో ఒక్కొక్కరి వివరాలు సేకరించడం జరిగిందని, నిజమైన పేదలను గుర్తించి అర్హులైన పేదలకు పథకాల అందించడానికి అలాగే సంక్షేమ పథకాలు అందిం చాలని కృతనిజంతో బీసీ కులగననగా చేస్తున్నామని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ చల్లా వంశీచందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం ఇంటి ఒటి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మాజీ జిల్లా మహిళా అధ్యక్షులు శ్రీమతి బెక్కరి అనిత, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మున్సిఫల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్,మాజీ జెడ్పిటిసి శేఖర్ నాయక్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ ధర్మాపూర్ నర్సింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

అమర్ రాజా కంపెనీ ముందు గ్రామస్తుల ఆందోళన



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఐటీ కారిడారులు గత ప్రభుత్వం అనుమతులతో పనులు జరుగుతున్న అమరరాజా కంపెనీ ముందు గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. సోమవారం ఎదిర, అప్పనపల్లి, అంబటిపల్లి, సిద్దాయిపల్లి గ్రామస్తులు అమరరాజ కంపెనీ పనులు తక్షణమే ఆపాలంటూ కంపెనీ ముందు జిల్లా కలెక్టర్ రావాలంటే నినాదాలు చేశారు. ఎదిర శివారులో నిర్మాణంలో ఉన్న అమర్ రాజా పరిశ్రమను వెంటనే ఆపు చేయాలని ఎదిర, దివిటిపల్లి, అంబటిపల్లి, సిద్దయ్యపల్లి గ్రామాల ప్రజలు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో మమ్ములను భయపెట్టించి బెదిరించి బలవంతంగా మా భూములను లాక్కొని కంపెనీ ఏర్పాటు చేసేందుకు అనుమతులు తీసుకువచ్చారని వారు ఆరోపించారు. ఈ గ్రామాల పరిధిలో గత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్మెంట్ భూములు ఎక్కువగా ఉన్నాయని అందరు బలహీన వర్గాలకు చెందిన వారిని అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వారు మేము అధికారంలోకి రాగానే కంపెనీ మూసివేస్తామని. చేయిస్తామని హామీ ఇచ్చిన విషయం వారు గుర్తు చేశారు. ఈ కంపెనీ ప్రారంభమైతే ఈ ప్రాంతమంతా మరో పోలేపల్లి అవుతుందని నాలుగు గ్రామాల మొత్తం కలుషితమై వ్యవసాయ భూములు పనికిరాకుండా పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నవ తెలంగాణ ద్వారా ఎమ్మెల్యేలను ప్రశ్న వేయగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వమే రాజ్యాంగబద్ధంగా అన్ని హక్కులు ఆ కంపెనీకి ఇచ్చిందని తెలిపారు. ఒప్పందం ప్రకారం పొల్యూషన్ బయటికి రాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 70 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు.

సీఎం నోట విద్య కానుక మాట

- 6 న సీఎంకు ఘనమైన స్వాగతం పలుకుదాం ...
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

75 సంవత్సరాల తర్వాత ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికై మొదటిసారిగా ఉమ్మడి జిల్లా కేంద్రానికి వస్తున్న రేవంత్ రెడ్డి నోట విద్య కానుక మాట వస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కి ఘనమైన స్వాగతం పలుకుదామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి ఈనెల 6వ తేది సాయంత్రం నాలుగు గంటలకి స్థానిక యంవియస్ కళాశాల మైదానంలో జరిగే ప్రజాదీవెన సభలో పాల్గొం టున్నారని ఆయన తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా మన జిల్లా బిడ్డ ఉండడం ఈ జిల్లాకు ఎంతో గర్వకారణం అని ఆయన అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ అభివృద్ధికి ఆయన కృత నిశ్చయంతో ఉన్నారని, అన్ని రంగాలలో మహబూబ్ నగర్ ను విశేషంగా అభివృద్ధి చేస్తారని ఆయన తెలిపారు. కేసీఆర్ వారి కుటుంబం గత పది సంవత్సరాలుగా చేసిన దోపిడితో తెలంగాణ తేలుకోలేకపోతుందని, వారు ఏ ఒక్క వ్యవస్థను వదిలిపెట్టకుండా విధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. అదే విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి గారు శ్వేత పత్రం ప్రవేశపెట్టి బిఆర్ఎస్ వారి నగ్నత్వం బహిర్గతం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడానికి సహచర క్యాబినేట్ మంత్రులతో చర్చించ, అన్ని పథకాలను అమలు చేస్తున్నారు అని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను ఎన్నికల సందర్భంగా ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చడానికి ఇచ్చిన హామి మేరకు గౌరవ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి తగు విధంగా కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే కొడంగల్ నియోజకవర్గంలో పలు విద్యా సంస్థలకు ఈ మధ్యనే కోస్గి లో అంకురార్పణ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా భౌగోళికంగా మాత్రమే వేరు పడ్డదని, మానసికంగా పద్నాలుగు నియోజకవర్గాలు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నే అని ఆయన స్పష్టం చేశారు. ఈ మధ్యనే పాలమూరు విశ్వ విద్యాలయానికి వంద కోట్ల రూపాయల నిధులు రావడానికి ముఖ్యమంత్రి కృషి ఎంతో ఉందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో పాలమూరు పటం ప్రపంచ విద్యా పటంలో ప్రధానంగా నిలువాలనే సంకల్పం ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలుగా మాకు మరియు ఈ జిల్లా బిడ్డగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి కి ఉందని అతి త్వరలో ఆ కల సాకారం అవుతుందని ఆయన తెలిపారు.కేసిఆర్ స్వార్థంతోటి, కాంట్రాక్టర్ల కక్కుర్తి తోటి పన్నెండు వేల కోట్లతో పూర్తి కావల్సిన పాలమూరు రంగారెడ్డి ముప్పై శాతం పనులు కూడా పూర్తి కాకుండా రేటు పెంచి ఎనభై శాతం పనులు పూర్తి అయినవి అని అబద్దాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. నెట్టెం, భీమా, కల్వకుర్తి లాంటి ప్రాజెక్టులన్నింటినీ త్వరలో పూర్తి చేస్తామని బీడు పారిన పంటపొలాలకు నీటిని అందించి, ఉమ్మడి మహబూబ్ నగర్ ను సస్యశ్యామలం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.75 సంవత్సరాల తరువాత ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన మన మహబూబ్ నగర్ బిడ్డ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొని ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ మన కోసం మన మహబూబ్ నఖర్ అభివృద్ధిని కాంక్షించే మన హమబూబ్ నగర్ బిడ్డ తొలిసారిగా జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ వ్యాప్తంగా ఉన్న యువత, సంఘ సంకర్తలు, విద్యావంతులు, మహిళలు, రేవంత్ రెడ్డి గారి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మన ప్రియతమ ముఖ్యమంత్రి గారికి అపురూపమైన, ఘనమైన స్వాగతం పలకాలని, అందు కోసం బహిరంగ సభకు స్వచ్చందంగా తరలి రావాలని, నియోజక వర్గం ఎమ్మెల్యే గా కోరుతున్నానని ఆయన ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఐ ఎన్ టి యు సి రాములు యాదవ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, సిజె బెనహర్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అవేస్, సేవాదళ్ సభ్యులు వెంకట లక్ష్మి, జగదీష్ పాల్గొన్నారు.



బీజేపీ బీఆర్ఎస్‌వి అంతర్గత ఒప్పందాలు

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



నవతెలంగాణ - జడ్చర్ల టౌన్

బీజేపీ, బీఆర్ఎస్‌వి అంతర్గత ఒప్పందాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికలో ఓడించడం కోసమే బీఆర్ఎస్ పార్టీ కుట్రలు పన్నుతుందన్నారు. ఒక 5 సంవత్సరాలు అక్కడే ఉండమని ప్రోత్సహిస్తు బీజేపీ కి సపోర్ట్ చేస్తుందన్నారు. కాని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ చిత్తూ చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రెండు పార్లమెంట్ సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వంశీ చంద్ రెడ్డి పేరును ప్రకటించారాని, త్వరలో నాగర్ కర్నూల్ అభ్యర్థి పేరును ప్రకటించి రెండు సీట్లను ముఖ్య మంత్రి గెలిపిస్తారని స్పష్టం చేసారు. మహబూబ్ నగర్ పార్ల మెంట్ అభ్యర్థి కోసం తామంతా సమిష్టిగా కస్టపడి గెలిపిస్తామని చెప్పారు.

సీఎం సభను విజయ వంతం చేయాలి

రేపు మహబూబ్ నగర్ లో జరిగే పాలమూరు ప్రజా దీవెన బహిరంగ సభకు వస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి సభను విజవంతం చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పిలుపు ఇచ్చారు. జడ్చర్ల విలేకరులతో క్యాంప్ ఆఫీస్ లో ఇష్టా గోష్టిగా మాట్లాడారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. ప్రజలు అధిక మొత్తం లో వచ్చి రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమన్నారు. విలేకరులకు అండగా వుంటా. జడ్చర్ల నియోజకవర్గ కేంద్ర విలేకరులకు అండగా వుంటానని హామీ ఇచ్చారు. సోమవారం సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకు రావాలని దానికి విలేకరులంతా ప్రయత్నించాలని అన్నారు. అనంతరం విలేకరులకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాలను అక్కడ జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. నాసిరకం పనులు చేయవద్దని కాంట్రాక్టర్ కు హెచ్చరించారు. స్థలాలు రాని వారందరికీ స్థలాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అయన వెంబడి కాంగ్రెస్ నాయకులు నిత్యనందం,బూర్ల వెంకటయ్య, మీనాజ్, కౌన్సిలర్ కుమ్మరి రాజు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా రాఘవేందర్

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణానికి చెందిన బొక్క రాఘవేందర్ యూత్ కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గ జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తున్న బొక్క రాఘవేందర్‌ను పని తీరును గుర్తించిన అధిష్టానం సోమవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మాజీ డీసీసీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్ టౌన్ అధ్యక్షుడు బాలు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. బొక్క రాఘవేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జనరల్ సెక్రటరి గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం నా వంతు కష్టపడతానని అన్నారు. వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అధిక మెజారిటీతో గెలవడానికి కృషి చేస్తా అన్నారు. నన్ను అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ గా నియమించినందుకు మాజీ డీసీసీ అధికార ప్రతినిధి దుష్యత్ రెడ్డికి వాసు యాదవ్‌కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటాను అన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

ఒరిగిన విద్యుత్ స్తంభం



వనపర్తి :వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లబ్ నగర్ 33 వ వార్డులో ఐరన్ విద్యుత్ స్తంభం సోమవారం ఉదయం ఒక్కసారిగా ఒరిగి కూలిపోయింది. ఘటన సమయంలో అక్కడ స్థానికులకు ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు. దీంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది. స్తంభం ఒరిగిపోయిన విషయం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, గులాం ఖాదర్ వెళ్లి విద్యుత్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే ఐరన్ పోల్ ను తొలగించి స్తంభాన్ని మార్చి వార్డు ప్రజలకు విద్యుత్ అంతరాయం తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అలాగే పట్టణంలోని వివిధ వార్డులలో మిగిలిపోయిన ఐరన్ పోల్స్ లను గుర్తించి వెంటనే సిమెంట్ పోల్స్ ని ఏర్పాటు చేసి వనపర్తి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని విద్యుత్ పై అధికారులకు మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఫోన్ ద్వారా తెలిపారు. సంఘటన స్థలానికి ఆలయ చైర్మన్ అయ్యలూరి రఘునాథ చార్యులు, బి.ఆర్.ఎస్ నాయకులు నీల స్వామి, కడెం శేఖర్ సంబంధిత అధికారులు సందర్శించి సమీక్షించారు.

పల్స్ పోలియోను పరిశీలన

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలు పట్టణంలోని బీసీ కాలనీలో పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మానిటర్ టీం అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో స్టేట్ మానిటరింగ్ అధికారి రామాంజనేయులు, నరసింహారెడ్డి, వైద్యశాఖ వైద్య సిబ్బంది సామ్రాజ్యలక్ష్మి సురేందర్ గౌడ్, ఆశ కార్యకర్తలు, వివిధ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బీడీ కార్మికులందరికి జీవన భృతి ఇవ్వాలి '



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల్ కేంద్రంలో తెలంగాణ బీడీ సిగర్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి మహబూబ్ నగర్.జిల్లా సమావేశం అమరచింత కార్యాలయం లో కా,, బుచ్చన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బీడీ సిగర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహిమోద్ నాయకులు వేణు గోపాల్, రమేష్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా లో ఉన్న బీడీ కార్మికుల వేతనాలు ఒప్పందం రెండు సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా డిమాండ్ నోటిస్ ఇచ్చేందికే సమావేశం జరిగింది. బీడీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. గ్రాడివిటీ, ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీ చేసే కార్మికులందరికి జీవన భృతి ఇవ్వాలని, అమరచింత లో 4 వందల బీడీ గుర్తింపు కార్డులు ఉన్న అందరికి జీవన భృతి చాలా మందికి రావడం లేదన్నారు. అధికారికముగా మాత్రం అమరచింత లో 6 వందల జీవన భృతి పింఛన్ లు వస్తున్నాయా,అర్హులైన బీడీ కార్మికులకు కాకుండా వేరే వాళ్ళకి జీవన భృతి కింద పింఛన్లు మంజూరు చేయడం జరిగింది వెంటనే అధికారులు స్పందించి అర్హులైన బీడీ కార్మికులందరికీ జీవన ప్రతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీడీ కార్మిక సంఘము నాయకులు వెంకటన్న, అనంతమ్మ, మాణిక్యమ్మ వసంతమ్మ, సుజాత, స్వర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించండి అంగవైకల్యాన్ని అరికట్టండి



నవతెలంగాణ - పెబ్బేరు

.పెబ్బేరు మండలం శాఖాపూర్ వై.గ్రామంలో పోలియో నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా రెండవ రోజు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు,ఈ సందర్భంగా ఐదేండ్ల లోపు చిన్నారులకు పి హెచ్ యస్ సత్యమ్మ మేడం ఆధ్వర్యంలో సిస్టర్స్ దీవేనమ్మా, పోలియో చుక్కలను వేశారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పి హెచ్ యస్ సత్యమ్మ మేడం దీవేనమ్మ విజ్ఞప్తి చేశారు. పోలియో మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖా ఏర్పాట్లు పూర్తి చేసింది, ఈ నెల 3 నుంచి మూడు రోజుల పాటు ఐదేండ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రయాణ ప్రాంగణాలలో ప్రత్యేక కేంద్రాలు, మొబైల్ టీంలు ఏర్పాటు చేశారు.శాఖాపూర్ గ్రామంలో ఈ నెల 3 నుండి తేదీ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ప్రాథమిక పాఠశాలలో పోలియో చుక్కలు వేశారు,

మొదటి రోజు వేసుకోని వారికి

మార్చి 4 వ తేదీ ఈ రోజు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టి పోలియో చుక్కలు వేసుకోని వారిని గుర్తించి వ్యాక్సిన్ వేశారు,ఈ కార్యక్రమం మార్చ్ 5 తేదీ వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యాక్రమంలో పి హెచ్ యస్ సత్యమ్మ మేడం, ఎ యన్ యం దీవేనమ్మ, అంగన్వాడీ టిచర్ల తిరుపతమ్మ,జయమ్మ,.రమాదేవి,అనసూయ,ఆశా కార్యకర్తలు భారతి, సుకన్య,వీరమ్మ,సరితా,తదితరులు పాల్గోన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల తప్పనిసరి

నవతెలంగాణ - క్రిష్ణా



మండల పశుసంవర్ధక శాఖ సిబ్బంది లింగన్న తెలిపారు. జాతీయ పశు వ్యాధి నివారణ పథకం అమలులో భాగంగా మండలంలో హిందుపూర్ గ్రామంలో సోమవారం టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల లక్ష్యంగా ప్రతి గ్రామములో పశు పోషకులు తమ పశువులకు టీకాలు వేయించాలన్నారు. 4 నెలలు దాటిన ప్రతీ పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించుకోవాలని సూచించారు. మంగళవారం కున్ని, 6వ తేదీన తంగడిగి,7న కుసుమూర్తి తదితర గ్రామాలకు ఈ నెల అఖరుకల్ల పూర్తి స్థాయిలో టీకాలు వేస్తామని తెలిపారు.

కుంగ్ - ఫు లో విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

హైదరాబాద్ లోని టోలిచౌక్ లో జాతీయస్థాయి కుంగ్ - ఫు, కరాటే టోర్నమెంటులో దౌదర్పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వీరు ప్రథమ స్థానం సాధించి 11 బంగారు పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను అభినందించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నవతెలంగాణ : వనపర్తి



బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల పేపర్ల పత్రాలను సిఐటియు రాష్ట్ర కమిటీకి అందజేయడం జరిగిందని సిఐటియు జిల్లా కార్యదర్శి ఒక ఆంజనేయులు ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఫిబ్రవరి 1 నుండి 16 వరకు కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామ గ్రామం ప్రచారం చేస్తూ 133 గ్రామాల్లో కరపత్రాలు, పోస్టర్ల, సంతకాల సేకరణ ద్వారా జిల్లాలో ప్రచారం చేశామని పుట్ట ఆంజనేయులు తెలిపారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. రైతు వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం ఆట్రాయిడ్ ఫార్ములా ప్రకారం 26,000 ఇవ్వాలని కోరారు. కోటి మంది ఉన్న స్కీం వర్కర్లను అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం 2013 లోని ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 45వ సమావేశం తీర్మానం ప్రకారం కార్మికులుగా గుర్తించాలని ఆయన కోరారు. నరేంద్ర మోడీ 45వ తీర్మానాన్ని ఉల్లంఘించారని, ఆ తీర్మానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, హమాలీలకు, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల నుండి చేయించిన సంతకాల సేకరణ 9861 సంతకాలు సిఐ టి యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు కామ్రేడ్. చుక్క రాములు, కామ్రేడ్. పాలడుగు భాస్కర్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జయలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు పాల్గొన్నారు. రాష్ట్రంలో వచ్చిన అన్ని జిల్లాల సంతకాలు సేకరణలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అందజేస్తారని తెలిపారు.

సీసీ కెమెరాల బయోమెట్రిక్ కాదు



నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్వాడి కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పెట్టాలని ముఖ్యమంత్రి చెప్పే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉప సంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు కొత్తకోట పట్టణంలో అంగన్వాడీ టీచర్లు,ముఖ్య నాయకులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐసిడిఎస్ 1975 అక్టోబర్ 2న ఏర్పడిందని 48 సంవత్సరాలు కావస్తున్న 60 శాతం కేంద్రాలకు పక్క భవనాలు లేవన్నారు. బాత్రూములు, మంచినీటి సౌకర్యం, కరెంటు, కాంపౌండ్ వాల్స్ లేవని ఆరోపించారు.10 సంవత్సరాలు అయినా ఆరోగ్యలక్ష్మి మెస్ చార్జీలు పెంచలేదని వాపోయారు. కేంద్రాలలో బీరువాలు, టేబుల్స్ కుర్చీలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సరిపడ వంట పాత్రలు ఇవ్వలేదని, కూరగాయలు పాలు బద్రపరచుకోవడానికి ఫ్రిజ్లు ప్రభుత్వం ఇవ్వలన్నారు. సోప్స్, చీపుర్లు, బిందెలు, బకెట్లు సరిపోను ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత అసలు లేకుండా పోతుందని విమర్శించారు. కోడిగుడ్లు ప్రభుత్వం సప్లై చేస్తున్న 50 గ్రాముల గుడ్లు అసలు సప్లై చేయడం లేదని, అతి చిన్నవి పిట్ట గుడ్ల లాంటివి సప్లై చేస్తున్నారన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో సౌకర్యాలు లేక అస్తవ్యస్తంగా ఉన్నాయని, సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పెట్టాల్సింది కాదని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి సౌకర్యాలు కల్పించి బలోపేతం చేయాలని ఆయన వెల్లడించారు. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లను పర్మినెంట్ చేయాలన్నారు. ఎన్నికల ముందు 24 రోజుల సమ్మె కాలం వేతనాలు కూడా నేటికీ చెల్లించడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో పెట్టిన 18 వేల వేతనము, పిఎఫ్ సౌకర్యం పైన నేటికీ స్పందించడం లేదన్నారు. క్వాలిటీతో కూడిన పోషకాహారం సప్లై చేసే విధంగా ఫుడ్ సప్లై చేసే కాంట్రాక్టు వ్యవస్థ పైన ప్రభుత్వం నిఘ పెట్టాలన్నారు. అంగన్వాడి టీచర్ల, ఆయాల సమస్యలు పరిష్కరించాలని లేనట్లయితే మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు వనజ కుమారి, ఆత్మకూర్ ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు సావిత్రి, ప్రసన్న, కళావతి, బాలేశ్వరమ్మ ,అన్నపూర్ణ, దీనమ్మ, తస్లీం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాత బోర్లు పునరుద్ధరణకు చర్యలు

- పర్యవేక్షణలో అధికారులు

నవతెలంగాణ- ఉండవల్లి



ఎండాకాలం సమీపంలో ఉన్న గ్రామాల్లోని నీటి కోసం ఏర్పడింది. మిషన్ భగీరథ నీళ్ల అంతరాయం ఏర్పడడంతో గ్రామాల్లో నీటి కోసం ఇబ్బందులు మొదలయ్యాయి. నీటి సమస్య పరిష్కారం కోసం అధికారులు పాత బోర్లు పునరుద్ధరణ కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపడుతున్నారు. వివరాల్లోకెళితే. మానవపాడు మండల పరిధిలోని చిన్న పూతలపాడు పెద్దపోతులపాడు గ్రామాల్లోని మూడు రోజుల నుంచి నీటి సమస్య తీవ్రంగా ఉన్నది. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సోమవారం నాడు మండల స్థాయి అధికారులు గ్రామాన్ని సందర్శించి నీటి సమస్య పరిష్కారం కోసం పాత నాన్న చేపట్టితే సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు ఆశించారు. బోర్లు పున్నదరణ చేపడితే గ్రామంలో వాడుకోవడానికి మీరు సమస్య కొంతవరకు పరిష్కారం లభిస్తుందని అధికారులు తెలిపారు. దీనిపైన ఉన్నతాధికారులు నివేదిక్ పంపి వీలైనంత త్వరలో నేటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి. మిషన్ భగీరథ ఎఇ రవీందర్. మండల స్థాయి స్థానిక అధికారులు పాల్గొన్నారు.

6న ప్రజా దీవెన ముగింపు సభ



మరికల్ : మండల కేంద్రంలో బుధవారము మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి వీరన్న కరపత్రాలు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మహబూబ్నగర్లో జరిగే పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా ప్రజా దీవెన ముగింపు సభను విజయవంతం చేయాలని, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కోరారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కార్యక్రమంలో గొల్ల కృష్ణయ్య, కె హరీష్, రవి, ఆంజనేయులు, అంజి రెడ్డి, రఘు, కాజా, మొగులయ్య, రామకృష్ణ, మల్లేష్, నాగరాజ్, గోవర్ధన్, సత్యప్ప, అనిఫ్ తదితరులు పాల్గొన్నారు..

వైర్లులు తెగి ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసం

- 15 లక్షల దాకా భారీ నష్టం





నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో హైవే లైన్ వైర్లు తిరిగి పడడంతోభారీ భారీగా నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో విద్యుత్ ప్రమా దానికి కారణం గుర్తు తెలియని వ్యక్తి ఇందిరమ్మ కాలనీలో చెట్టు కొట్టడంతో ఆ చెట్టు విరిగి లెవెన్ కె.వి లైన్ పై పడటం అదే విధంగా ఎల్ టి లైన్ కు కలుసుకోవడం తో ఈ విద్యుత్ ప్రమాదం జరిగినట్లుగా గ్రామ ప్రజలు తెలియజేశారు.గ్రామంలోని వీధిలైట్లు సర్వీస్ వైర్లు గ్రామానికి సంబంధించిన చాలా లైన్లు కలుసుకొని కాలిపోయి బూడిద అయి పోవడంతో ఎలక్ట్రానికు వస్తువులు కాలిపోవడంతో శబ్దాలు చేయడం జరిగింది ఈ శబ్దాలకు గ్రామస్తులు భయభ్రాంతులకు గురి అయి ఇండ్ల నుంచి పరుగులు తీశారని గ్రామస్తులు తెలిపారు. పలు ఇండ్లలో టీవీలు, ఫ్రిజ్లు ఫ్యాన్లు ,మీటర్లు, ఇంటి సామాగ్రి కాలిపోయి బూడిదైన పోయినట్లుగా గ్రామస్తులు తెలిపారు. ఇంత ఘోరంగా విద్యుత్ విద్యుత్ ప్రమాదం జరిగిన ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ ఈ అగ్ని ప్రమాదంలో చాలా ఇండ్లలో 10 నుంచి 15 లక్షల దాకా భారీ నష్టం జరిగినట్లుగా గ్రామ ప్రజలు అంటున్నారు.సంబంధిత అధికారులు వచ్చి ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఎందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలవవలసి ఉంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ - తెలకపల్లి



మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయం నందు సోమవారం తాహసీల్దార్ పాండు నాయక్ కేవీపీఎస్ 2024 డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు ,కుల వివక్షత అంటరానితనం వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయులు సామాజిక తత్వవేత్తలు మనందరికీ మార్గదర్శకులన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తితో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో డైరీ తీయడం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సంఘం ఎన్నో పోరాటాలు చేసి ప్రజలను చైతన్యం చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్, కేవీపీఎస్ మండల నాయకులు కొంగరి కాషన్న మండల కమిటీ సభ్యులు తిరుపతయ్య బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవ తెలంగాణ - వంగూరు

వంగూరు మండలంలోని గజర పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులుగా శ్రీలక్ష్మి డీఈఓ గా వైష్ణవి , ఎంఈఓ గా మని తేజ విద్యాశాఖ మంత్రిగా రేవంత్ గౌడ్ మరో 20 మంది విద్యార్థులు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని వెన్నచర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం, స్వపరిపాలన దినోత్సవం, ఘనంగా జరుపుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు బి. ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా, మారి విద్యార్థులకు చక్కగా విద్యా బోధనలు చేసి, తమ తమ విధులను చక్కగా నిర్వర్తించినట్లు ఆమె తెలిపారు. .విద్యాశాఖ మంత్రిగా హేమంత్, కలెక్టర్ గా భక్త ప్రహ్లాద, డిప్యూటీ కలెక్టర్ గా కౌసల్య, జిల్లా విద్యాశాఖాధికారిగా ఇందు, మండల విద్యశాఖాధికారిగా డి. అక్షిత, ప్రధానోపాధ్యాయురాలిగా శ్రీవాణి, ఉపాధ్యాయులుగా పూజ, ప్రవీణ్ కుమార్, డి. రజిత, జానకి రామ్ లు పీఈటీ గా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. నరేష్ ప్రశాంత్ లు అటెండర్లుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.ఉమాబాయి, ఉపాధ్యాయులు గోవిందమ్మ, లలిత, అశ్వంత్, కృష్ణ, నిఖిల్, లు గ్రామ విద్యావేత్త తిరుపతయ్య గౌడ్ పాల్గొనడం జరిగిందని ఈ కార్యక్ర మానికి అన్ని విధాలుగా ప్రోత్స హించిన సహాయ సహకారాలు అందించిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు ఉపాధ్యాయులను, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలిపారు.

నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ కందనూలు

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా సభ్యులు సమావేశమై నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న అచ్చంపేట కొల్లాపూర్ కల్వకుర్తి నాగర్ కర్నూల్ లో నియోజకవర్గాలలో ఉన్న వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగులకు ఉచిత భోజన వసతితో కూడిన కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ కి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ నిరుద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో ఉన్నందున ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల కి వెళ్లడం ఆర్థిక భారం అవుతుంది. కాబట్టి ఉచిత కోచింగ్ సెంటర్లు నాలుగు నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి నిరుద్యోగులు ఎంతో పట్టుదలతో కృషి చేసినామని ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ గుర్తు చేశారు. అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ , ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు తైలి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీకాంత్, కోశాధికారి వడ్డేమాన్ శ్రీకాంత్, మధుబాబు, కురుమయ్య శివకాశి, కర్ణాకర్ ,మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల కేంద్రంలోని మార్కం డేయ గుడి దగ్గర సోమవారం ఎంతో కఠిన దీక్షతో శివమాల ధారణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మహా పడి పూజ చేసి శ్రీశైలం వెళుతున్న శివ స్వాములకు గ్రామ ఎంపీటీసీ బెట్టరి రేణుక నాగరాజు దంపతులు శివ స్వాము లకు, భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని చేశారు. ఈ కార్యక్ర మంలో గురుశివ స్వాములు, కన్నె స్వాములు, కత్తి స్వాములు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు దీక్షలో ఉన్న శివ స్వాముల తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్లయ సెల శివాలయంలో పోలీసుల తనిఖీ

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లపూర్ రేంజ్ అమరగిరి అడవి ప్రంతంలొ మల్లయ సెల శివాలయంలో ఇటీవల కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో గుప్త నిధుల కోసమని తవ్వకాలను చేపట్టారని వ కొల్లాపూర్ అటవి శాఖ సిబ్బంది అన్నారు. సోమవారం అటవీ రేంజ్ అధికారి శరత్ చంద్ర రెడ్డి, సెక్షన్ అధికారి వెంకటేష్, బీట్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అమరగిరి అటవీ ప్రాంతంలోని మల్లయ్య సెల శివాలయంలో తనిఖీలు చేశారు. అక్కడ తనిఖీలో ఎలాంటి గుప్త నిధుల తవ్వకాల ఆనవాలు కనబడకపోవడంతో, ఇక్కడ గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయని వస్తున్న వద్దంతులు అనేవి అవాస్తవమని ప్రజలేవ్వరు నమ్మకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరు కూడా అటవీ ప్రాంతంలో వెళ్లకూడదన్నారు. ఒక వేళ ఎవరైనా వెళ్లినట్లు తెలిస్తే అటవీ సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకుపెడతాయని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.



ఆస్పత్రి ఖర్చుల కోసం ఆర్థిక సాయం..

నవతెలంగాణ - ఊరుకొండ



ఊరుకొండ మండల పరిధిలోని బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన కాటమోని కృష్ణయ్య(డోజర్) అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని సిటీ న్యూరో సెంటర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. శనివారం కాటమోని కృష్ణయ్య హాస్పిటల్ ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 80వేల రూపాయలను బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మిత్రులు, బిజెపి కార్యకర్తలు కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా భవాని యూత్ ఆధ్వర్యంలో 10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి' ఫిర్యాదులను పరిష్కరించండి

- **జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్**



నవతెలంగాణ- కందనూలు

ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 16 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పరిశీలించి,ఆయా శాఖల అధికారులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రజలు తమ యొక్క సమస్యల పరిష్కారానికి మన మీద నమ్మకంతో ఎంతో దూరం నుంచి వచ్చి ఫిర్యాదులు చేస్తారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు.నేడు వచ్చిన 16ఫిర్యాదుల్లో 15 ఫిర్యాదులు భూ సమస్యలపై వచ్చినవే కాగా ,ఒకటి విద్య శాఖ కు ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు ,డి ఆర్ డీ ఓ పీడీ చిన్న ఓబులేసు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 10 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ ఆదేశించారు.



ఆస్పత్రి కార్మికులకు వేతనాలు పెంచాలి

- 11 నుండి నిరవధిక సమ్మె
- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్

నవ తెలంగాణ కంద నులు

నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు.నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ కు సమ్మె నోటీస్ అందజేసిన పారిశుధ్య కార్మికులు. కలెక్టరేట్ ఎదుట నిరసన కలెక్టర్ కి వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐహెచ్ఎఫ్.ఎంఎస్ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి తక్షణమే నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని లేనిచో ఈనెల 11 నుండి నిరవధిక సమ్మెకు దిగుతామన్నారు. ఆస్పత్రి కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు.అనంతరం ఈనెల 11 నుండి



చేపట్టే నిరవధిక సమ్మె డిమాండ్ నోటీసులు జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్ యం ఓ కి అందజేశారు.కరోనా నేపథ్యంలో టెండర్ల గడువు ముగిసిన అప్పటి ప్రభుత్వం సకాలంలో టెండర్లు నోటిఫికేషన్ విడుదల చెయ్యని కారణంగా అప్పుడు రెండు సంవత్సరాలు వేతనాల పెంపుకు ఆసుపత్రి కార్మికులు నోచుకోలేదని, 2022 సంవత్సరం జూన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా ఐఎచ్ఎఫ్ఎంఎస్ నూతన టెండర్లు పూర్తిచేసి జీవో నెంబర్ 60 ప్రకారం కొత్త వేతనాలను అమలు చేసిన నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మాత్రం వివిధ కారణాలతో నేటికీ టెండర్ల ప్రక్రియ పూర్తి కాలేదని దీనితో మళ్లీ ఎప్పుడు ఏడాది నెరగా కార్మికులు వేతనాల పెంపుకు నోచుకోలేదని మొత్తంగా నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రి కార్మికులు ఆరు సంవత్సరాలుగా ఒక్క రూపాయి వేతనం కూడా పెరగకుండా వెట్టిచాకిరికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శానిటరీ భద్రత పేషెంట్ నిర్వహణ కోసం 2017లో ఎంపికైన ఎస్ ఎస్ సి ఏజెన్సీ అప్పటి జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి 10200 వేతనం చెల్లించాల్సి ఉండగా కేవలం 7600 మాత్రమే చెల్లిస్తూ భారీ అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న ఆ ఏజెన్సీ పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అనేక పర్యాయాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదని మండిపడ్డారు. ఇలాంటి అవకతవకలకు పాల్పడే ఎస్ ఎస్ సి ఏజెన్సీ వారే టెండర్ల ప్రక్రియకు ఆటంకం కలిగిస్తున్నారని కోర్టులో తప్పుడు పిటీషన్లు వేసి కాలయాపనకు కారణం అవుతున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలకు ఊపిరి పోస్తు, ఆయువు పెంచే అత్యవసర విభాగమైన ప్రభుత్వ ఆసుపత్రిలో సమ్మెలోకి వెళ్లడం ఇష్టం లేదని కార్మికుల జీవితాలు దృష్టిలో పెట్టుకొని తక్షణమే సమస్యను పరిష్కరించి జరగకుండా నివారించాలని లేనిచో సమ్మెకు బాధ్యత కార్మికులది కాదని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీనివాస్ ఆసుపత్రి కార్మికులు అజ్మీర మన్నెమ్మ రేణుక గౌరమ్మ మహేశ్వరి అలివేల జ్యోతి సంతోషమ్మ మన్నెమ్మ అలివేల బాలకృష్ణ యాదగిరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పోలియో చుక్కలు

నవతెలంగాణ - కందనూలు

ఇంటి ఇంటికి వెళ్ళి పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది గీతాంజలి ప్రిప్రైమరీ స్కూల్ లో పర్యవేక్షిస్తున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా రవి కుమార్ నాయక్ ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఇంటి ఇంటికి తిరిగి పోలియో చుక్కలు పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సున్న నుండి ఐదు సంవత్సరాల వయస్సు లోపు ఉన్న చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అన్ని ప్రిప్రైమరీ స్కూళ్లలో వైద్య సిబ్బంది వెరిఫై చేయాలని ఏ ఒక్క చిన్నారిని వేదిలేయొద్దన్ని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణా అధికారి నిరంజన్, మల్లమ్మ, కళ్యాణ్, చంద్రకళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



బిజినేపల్లి : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాలెం ఉపకేంద్రాన్ని ఈరోజు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది పనితీరును గురించి ఆరా తీశారు గ్రామంలోని జీరో టు ఫైవ్ ఇయర్స్ పిల్లలను క్రాస్ చెకింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా టీకా అధికారి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఇంటింటికి తిరిగి పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేసి పోలియో రహిత రాష్ట్రంగా మార్చాలని సిబ్బందికి సూచించారు ఇట్టి కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కే గోవర్ధన్ ఏఎన్ఎం గజవర్ధనమ్మ ఆశా వర్కర్లు షమీం పార్వతి జయమ్మ అంగన్వాడి టీచర్ రజియా జిల్లా వ్యాక్సిన్ స్టోర్స్ మేనేజర్ డి కుమార్ పాల్గొన్నారు.

నైపుణ్య మగ్గం పని శిక్షకులకు ఆర్థిక సహాయం అందిస్తాం

నవతెలంగాణ- తెలకపల్లి

ఎస్బిఐ ఆర్సెట్టి రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో నిర్వహిస్తున్న మగ్గం ఎంబ్రాయిడింగ్ శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడానికి ఎస్బిఐ బ్యాంకు ద్వారా రుణ ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఎస్బిఐ ఆర్సిటీ డైరెక్టర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య తెలకపల్లి ఆధ్వర్యంలో ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎస్బిఐ ఆర్సెట్టి డైరెక్టర్ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తి గా నేర్చుకుని పూర్తిస్థాయిలో సంపూర్ణమైన నైపుణ్యం ద్వారా నేర్చుకున్న వారికి ఈ మగ్గం వర్క్ కు ఒక జాకెట్ పీస్ కు డిజైన్ వర్క్ చేసినందుకు సుమారు 3500 రూపాయలు నుంచి పదివేల రూపాయలు వరకు సంపాదించవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండిఓ కృష్ణయ్య ఏపీఎం నిరంజన్ ఏపీఓ మల్లేష్ ఎస్బిఐ శిక్షకులు చంద్రశేఖర్ మరియు ఫరీదా అతుల్ పార్వతమ్మ.మండల సమాఖ్య అధ్యక్షురాలు అర్చన కార్యదర్శి అమృతమ్మ కోశాధికారి ఉష సీసీలు నరసింహ సుజాత శిక్షణ పొందిన వాళ్లు గాయత్రి నీలమ్మ లక్ష్మి శివలక్ష్మి, ఎల్లమ్మ అలివేల పాల్గొన్నారు.



పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి..



నవతెలంగాణ- వెల్దండ

ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటు టీకాలను తప్పనిసరిగా వేయించాలని వెల్దండ పశు వైద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. సోమవారం వెల్దండ మండలం బండోనుపల్లీ, గుండాల, చొక్కానపల్లి గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి రోగ నివారణ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, రియాజ్,వెంకన్న నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్ తదితరులు పాల్గొన్నారు...

తిమ్మాజిపేట : ప్రతి పశువు టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశు వైద్యాధికారి శ్రావణి తెలిపారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. అప్పాజిపల్లీ గ్రామంలో 191 పశువులకు చేగుంట గ్రామంలో 74 పశువులకు ఆవంచ గ్రామంలో 144 పశువులకు టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి వైరస్ వలన వ్యాప్తి చెందుతుంది.గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. ఈ కార్యక్రమం మార్చి 1 నుండి 31 వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కోడేరు : పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలి కుంటు వ్యాధి టీకాలను ప్రారంభించిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ భాను కిరణ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పశువులకు గాలికుంటు వ్యాధికి టీకాలు వేశారు.ఈ టీకాల కార్యక్రమం ఈ నెల 31 వరకు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి రైతు పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించాలన్నారు.

మహిళలు హక్కులు తెలుసుకోవాలి



నవతెలంగాణ -బల్మూరు

నేటి మహిళలు తమ హక్కులను తెలుసుకునేందుకు ప్రయత్నించాలని తహసిల్దార్ శైలేంద్ర కుమార్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటికీ మహిళల పట్ల అసమానత చిన్న చూపు చూసే వారికి మహిళలు తమ హక్కులు తెలుసుకొని ప్రశ్నించినట్లయితే అసమానతలు తొలగి అవకాశం ఉందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ,జెండర్ మహిళల సాధికారత గురించి, మహిళ హక్కుల గురించి, గృహహింస చట్టాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శైలేంద్ర కుమార్ ఇన్చార్జి సిడీపీఓ అమృత, ఏటిఎం చిట్టెమ్మ ,సూపర్వైజర్ నిర్మల, భారతి ఉమెన్ హబ్ జండా స్పెషలిస్ట్ సునీత, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ పార్వతి,అంగన్వాడి టీచర్స్ శ్రీదేవి, జయప్రద, సునీత, నీలాబాయి తల్లులు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగనిర్వహణలో నిర్లక్ష్యవహిస్తేసహించేది లేదు.

- **జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ వెంకట దాస్**



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలిగించిన సమయపాలన పాటించకపోయినా సహించేది లేదని డిప్యూటీ డిఎంహెచ్వో వెంకట దాస్ సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికి చేశారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, రిజిస్టర్ లను వ్యాక్సిన్ లను మరియు టాబ్లెట్లను పరిశీలించారు. పల్స్ పోలియో విజయవంతనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అంగన్వాడి, ఆశా కార్యకర్తలను వైద్య సిబ్బందిని ఉపయోగించుకొని ఐదో తారీకు వరకు పోలియో చుక్కలను సున్నా నుండి అది సంవత్సరాలు గల చిన్నారులకు తప్పనిసరిగా వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిత్ కుమార్ సూపర్వైజర్ బాలాజీ సింగ్, ల్యాబ్ టెక్నీషియన్, లక్ష్మీ నరసింహ గౌడ్, ఉన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే దిశగా చర్యలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

రాష్ట్ర ప్రభుత్వం, సీసీఎల్ఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జెకె మోహన్ ధరణిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ధరణి లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను సోమవారం నుండి 9వ తారీకు వరకు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. ధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు 247 ఉన్నాయని వీటి పరిష్కారానికి కార్యాలయ సిబ్బందిని రెండు టీములుగా విభజించి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దరఖాస్తులను పరిశీలించి వీటి నివేదికలను జిల్లా కలెక్టర్, ఆర్డీఓ కుపంపడం జరుగుతుందని తెలిపారు. మార్చి 1 నుండి మూడు వరకు 21 కేసులను పరిష్కరించి ఉత్తర్వులను ఇవ్వడం జరిగిందన్నారు.కార్యాలయ సిబ్బంది ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, గిర్దవారిలు పవన్, రవి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండల కేంద్రంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా మండలి కార్యాలయం దగ్గర ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో పెంట్లవెల్లి మండల అంగన్వాడీ టీచర్స్ ఐకెపి బృందం ఏపీఎం ఎం.డి గౌస్దిన్, అంగన్వాడి సూపర్వైజర్ దుర్గా, సీ.సీ మమత మరియు అంగన్వాడీ టీచర్స్, ఐకెపి బృందం హబ్ అనిత తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలో ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను వారికి అందించారు.ఈ సందర్భంగా ఏపీఎం ఎం.డి గౌస్దిన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని మహిళలను చిన్నచూపు చూడొద్దని ఆయన అన్నారు. దేశంలో మహిళలు క్రీడల్లో మరియు చదువులో ఎంతగానో ముందుకు వస్తున్నారని దేశ కీర్తిని నలువైపుల చాటుతున్నారని వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించాలని ఆయన అన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
గద్వాల్ - నారాయణపేట
మంగళవారం | మార్చి 05, 2024 | www.navatelangana.com

బయోమెట్రిక్‌తోనే అధికారులు హాజరు నమోదు

నవతెలంగాణ - నారాయణపేట



బయో మెట్రిక్ ద్వారా ప్రతి అధికారి తమ హాజరును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం ప్రజావాణి రద్దు సందర్భంగా ప్రజావాణి హాలు లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు వేయాలని తమ సిబ్బంది ద్వారా కూడా హాజరు వేయించాలని అందరూ సమయపాలన పాటించాలని కోరారు. జిల్లా వెబ్ సైట్ అప్ డేట్ చేయడం కోసం అధికారులు తమ వివరాలు కలెక్టరేట్ ఏవో కు అందజేయలని పేరు, సిబ్బంది హెూదా వారి ఫోన్ నెంబర్ లను ఏవో కు ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించినచో ఆయా కార్యక్రమాల ఫోటోలను వెబ్ సైట్ లో పొందుపర్చాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసే వరకు ఎవ్వరికీ సెలవులు ఉండవని కలెక్టర్ అన్నారు.జిల్లా నుంచి ఇతర జిల్లాలకు డిప్యూటేషన్ వేయించుకుంటున్నారని, అలాంటి వాటికి అనుమతులు ఇవ్వనని చెప్పారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని ప్రజలు ఎవ్వరూ కూడా ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని, ఇక్కడికి వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ సూచించారు. ఎన్నికల అనంతరం తిరిగి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పియస్ నాగేంద్ర ప్రసాద్, ఏవో నరసింగ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్



జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి ఫిర్యాదులను ఎస్పీ యోగేష్ గౌతమ్ స్వీకరించారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 5 ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సీఐ,ఎస్ఐ లకు ఫోన్ ద్వారా సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయా పోలీస్ స్టేషన్ సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడి చట్ట ప్రకారం గా పరిష్కరించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

నర్సింగరావుకు ఘన సన్మానం



నారాయణపేట టౌన్ :నారాయణపేట కు నూతనంగా వచ్చిన మహిళా శిశు సంక్షేమ శాఖ అండ్ వయో వృద్ధుల వికలాంగుల సంక్షేమ శాఖ డి బ్ల్యు ఓ నర్సింగరావు ను సోమవారం వికలాంగుల రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు విజ్వార్ నగేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా పూల మొక్క శాలవతో సన్మానించారు. ఈ సందర్భంగా నాగేష్ గౌడ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలోని పలు సమస్యలపై డి డబ్ల్యూ ఓ దృష్టికి తీసుకెళ్తూ అందులో భాగంగా నారాయణపేట జిల్లాలో పెండింగ్ లో ఉన్న దాదాపు 40 మ్యారేజ్ ఫండ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆన్లైన్ ల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి దివ్యాంగునికి మూడు చక్రాల మోటార్ వెహికల్స్ ఇవ్వాలన్నారు. ఉపాధి కొరకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలను పెంచాలని అట్టి రుణాలు ప్రతి దివ్యాంగునికి అందేటట్లు చూడాలని, అదేవిధంగా బ్యాక్లాగ్ పోస్టులను మన జిల్లాలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను దివ్యాంగుల ద్వారా భర్తీ చేయాలని, పది సమస్యలపై డిడబ్ల్యు ఓ దృష్టికి తీసుకెళ్లారు. డి డబ్ల్యూ ఓ స్పందించి సానుకూలంగా అడిగిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఆంజనేయులు, ఉప్పు తిరుపతయ్య ,రాఘవేంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.

వందమందికి ల్యాబ్ టెక్నీషియన్ పరీక్ష



నవతెలంగాణ :మక్తల్

మక్తల్ లో నేడు లైన్స్ భవనంలో ఉచిత డయాబెటిక్ మరియు బ్లడ్ ప్రెషర్ పరీక్ష కేంద్రాన్ని అధ్యక్షులు బి .అంబదాస్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేవారు. కార్యక్రమంలో సుమారు వందమందికి ల్యాబ్ టెక్నీషియన్ పరీక్ష నిర్వహించగా 30 మందికి మధుమేహం మరియు 40 మంది కి బీపీఉన్నట్లు గుర్తించారన్నారు.. కార్యక్రమంలో లైన్ సభ్యులు ఎస్ రమేష్ రావు రీజియన్ చైర్మన్, అనుగొండ శ్రీనివాస్ విజన్ చైర్మన్, అంజన్ ప్రసాద్ కోశాధికారి,సత్య ఆంజనేయులు,పృథ్వీరాజ్ జాయింట్ సెక్రెటరీ,టి రాకేష్ లైన్ బి. అంబాదాసు రావు అధ్యక్షులు పాల్గొన్నారు.

ఈవిఎం గోదాంను పరిశీలన

నారాయణపేట టౌన్ :



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రం లోని ఈ వి ఎం గోదాంను సోమ వారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ కు మిత్తల్ పరిశీలించారు. అనం తరం మక్తల్ తహశీల్దార్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సందర్శించారు.

ప్రజా దీవెన ముగింపు సభను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి వీరన్న కరపత్రాలు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్లో జరిగే పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా ప్రజా దీవెన ముగింపు సభను విజయవంతం చేయాలని, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కోరారు.కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కార్యక్రమంలో గొల్ల కృష్ణయ్య కె హరీష్, రవి, ఆంజనేయులు, అంజి రెడ్డి, రఘు, కాజా, మొగులయ్య, రామకృష్ణ, మల్లేష్, నాగరాజ్, గోవర్ధన్, సత్యప్ప, అనిఫ్ తదితరులు పాల్గొన్నారు..

ఆర్ ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్. శ్రీకాంత్

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్



నారాయణపేట పోలీస్ హెడ్ క్వార్టర్స్ నూతన రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ గా శ్రీకాంత్ సోమవారం రిజర్వ్ ఇన్స్పెక్టర్ అడ్మిన్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు సి ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ హైదరాబాద్ నుండి బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. ఇంతకుముందు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అడ్మిన్ గా ఉన్న శేఖర్ బాబు బదిలీపై సి ఎ ఆర్ అంబర్ పేట్ ట్రైనింగ్ సెంటర్ కు బదిలీ పై వెళ్లారు. నూతన రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌గా అడ్మిన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఎస్. శ్రీకాంత్ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ను పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

మహాశివరాత్రి ఘనంగా నిర్వహించుకుందాం : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



మహా శివరాత్రి మరియు మహాకుంభాభిషేకం మహెూత్సవములు ఘనంగా నిర్వహించేందుకు సంబందిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ, మున్సిపల్, పోలీసు , విద్యుత్తు, వైద్య ఆరోగ్యశాఖ, రోడ్లు భవనాలు, తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల విషయమై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి దర్శనం కోసం వస్తారు కనుక అందుకు అనుగుణంగా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. 12 సం.లకు ఒకసారి వచ్చే మహా కుంబాభిషేకము కార్యక్రమములు ఈ నెల 4వ తేది నుండి 8వ తేది వరకు నిర్వహించే ఉత్సవాల సందర్భముగా 8వ తేది శుక్రవారము రోజు మహా శివరాత్రి మరియు మహా కుంబాభిషేకము మహెూత్సవమును దర్శనార్థమై విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ,దర్శనం అయ్యి తిరిగి వెళ్ళే వరకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా త్రాగు నీరు , పార్కింగ్ , నిరంతర విద్యుత్ , వైద్య సదుపాయం ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహా శివరాత్రి మరియు మహా కుంబాభిషేకము మహెూత్సవమును నాడు ఎలాంటి తోపులాట జరుగకుండా, తుంగభద్ర నది పుష్కర ఘాట్ నందు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఏమైనా సమస్యలు తలెత్తుతే అలంపూర్ ఎస్.ఐ 8712670285, సి.ఐ 8712670286 మరియు అత్యావసర సేవలకు దేవాదయ శాఖ ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 08502241327 కు భక్తులు సంప్రదించాలని అన్నారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 102, 108 వాహనలను దేవాలయం వద్ద ఏర్పాటు చేయలన్నారు. హెల్త్ క్యాంపు నందు ఓ.ఆర్.ఎస్ ప్యాకేట్స్, అవసరమైన మందులతో పాటు మెడికల్ ఆఫీసర్, ఆశ, ఎ.యెన్.ఎం లను 24 గంటాలు అందు బాటులో ఉంచాలన్నారు. తుంగభద్ర నది పుష్కర ఘాట్ నందు ప్రమాదాలు జరగకుండా ముంద స్తుగా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులకు ఆదేశించారు. అలంపూరు చౌరస్తా నుండి అలంపూరు వరకు 03 బస్సులను, మరియు కర్నూలు నుండి అలంపూరు వరకు 07 అధనపు బస్సులను నడిపించాలని డిపో మనేజేర్ కు ఆదేశించారు. మున్సిపల్ శాఖ అద్వర్యంలో పరిశు ద్యంతో పాటు విధి దీపాలు నిరంతరం వెలిగించా లన్నారు.ఆలయము పరిసరాలలో చెత్త కనపడ కుండా ఎప్పటికపుడు శుభ్రపరిచి, బ్లీచింగ్ పౌడర్ వేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సిబ్బందికి ఆదేశించారు. ప్రధాన రహదారిపై రోడ్డుపై తీసిన గుంతలను మరమతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశి ంచారు.ఈ సమావేశంలో ఈవో పురెందర్ , డి ఎం హెచ్ ఓ శశికళ , మిషన్ భగీరథ శ్రీధర్ రెడ్డి , డి.ఎస్.పి కే.సత్యనారాయణ, ఆర్.టి.సి డి.ఎం మంజుల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

15న విద్యార్థుల ఎంపిక

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, తేది: 15-3-2024 లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యం . శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల వాస్తవ్యులైన అర్హులైన గిరిజన బాల, బాలికల నుండి 2024-25 విద్యా సంవత్సరములో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ (బేగంపేట %డ% రామంతపూర్) యందు 1వ తరగతిలో (డేస్కాలర్) ప్రవేశము కొరకు, తేది: 01-06-2017 నుండి 31-5-2018 మధ్య కాలములో జన్మించి ఉండాలన్నారు. అర్హులైన గిరిజన , మరియు ఎరుకల విద్యార్థిని/ విద్యార్థులు దరఖాస్తుతో అన్ని ధృవీకరణ పత్రముల జిరాక్స్ పై అటేస్ట్ చేయించి జతపరిచి తేది 11-3-2024 సాయంకాలము 5.00 గంటలలోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, వనపర్తి రూమ్ నెంబరు.118, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, మర్రికుంట, వనపర్తి వారి కార్యాలయములో సమర్పించాలన్నారు. తల్లిదండ్రులు వార్షిక ఆదాయము రూ.1,50,000/- లు గ్రామీణ ప్రాంతము వారికి, రూ.2,00,000/- పట్టణ ప్రాంతము వారికి మించరాదన్నారు. కుల, ఆదాయ మరియు నివాస ధృవీకరణ పత్రములు సంబదిత మండల తహసీల్దార్ల నుండి మీ సేవ ద్వారా పొందవలెను. దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, వనపర్తి వారి కార్యాలయము నుండి పొందవచ్చును తేది: 11-3-2024, ఆ తదుపరి వచ్చిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలో తీసుకొనబడవు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, తేది: 15-3-2024 ఉదయము 11.00 లకు లాటరీ పద్ధతి ద్వారా సమావేశ మందిరము, సమీకృత జిల్లా కలెక్టర్ గారి కార్యాల యముల జోగులాంబ గద్వాల్ నందు ఎంపిక చేయబడును. సంప్రదించు సెల్ నెంబర్: 8309183353.

100 పడకల ఆసుపత్రిని వినియోగంలోకి తీసుకురావాలి



నవ తెలంగాణ : ఉండవెల్లి

ఎన్నికల ముందు హడావుడి చేసి ప్రారంభించిన వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం వినియోగంలోకి తీసుకురావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సింగిరెడ్డి మద్దిలేటి అన్నారు. సోమవారం అలంపూర్ చౌరస్తాలోని 100 పడగల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించారు. కోట్ల రూపాయల నిధులు ఖర్చుపెట్టి ప్రజలకు సేవలు అందించడంలో ప్రభుత్వాలు విఫలవమైయ్యాని వారు విమర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అందుబాటు లేకపోవడంతో వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లి. డబ్బులు ఖర్చు పెట్టుకుని అప్పుల పాలై మునుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్య తీసుకొని వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి రోగులకు సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏదన్నా సిఐటి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణ కోసం అవగాహన



ఊట్కూర్:నీటి ఎద్దడి నివారణ కోసం గ్రామంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని చిన్న పొర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి కె లోకేష్ అన్నారు ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి వచ్చిన సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు గ్రామంలో నీటి ఎద్దడి నివారణ కోసం మూడు బోర్లను మరమ్మత్తులు చేయించడం జరిగిందన్నారు అవసరాన్ని బట్టి గ్రామంలో నూతన రెండు బోర్లు వేయించడం జరుగుతుందన్నారు ఎస్సీ వాడలో నీటి ఎద్దడి గతంలో ఉండేదని ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యే విధంగా చూడడం జరిగిందన్నారు ఏడవ వార్డులు ఉప్పు నీరు సరఫరా అవుతున్న విషయాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని త్వరలో మంచినీరు సరఫరా అయ్యేవిధంగా చూడడం జరుగుతుందన్నారు హరితహారం కార్యక్రమం లో నాటిన మొక్కలను పర్యవేక్షిస్తూ మొక్కలు ఎండిపో కుండా నీరు పో హించటం జరుగుతుందన్నారు మొక్కల చుట్టుపక్కల గడ్డిని తొల గించి శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు ప్రధాన రహదారి పై పాఠశాల సమీపంలో రోడ్డుకు ఇరువైపున పిచ్చి మొక్కలు గడ్డి పెరగటంతో వాటిని శుభ్రం చేయించే పనులు జరుగుతుందన్నారు గ్రామంలో రోజు ప్రధాన రోడ్లు శుభ్రం చేయించడం చెత్త సేకరణ కోసం వాహనం తిరుగుతుందన్నారు ప్రజలు చెత్తను ఇక్కడ పడితే అక్కడ వేయరాదని తడి చెత్త పొడి చెత్త వీరు జయించి చెత్త సేకరణ కోసం వచ్చే వాహనంలో వేయాలని ప్రజలకు సూచించారు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జోరుగా కొనసాగుతున్నాయి అన్నారు పనుల కోసం నిత్యం 90 మంది నుండి 110 మంది కూలీలు పనికి వస్తున్నారని రాబోయే రోజుల్లో మరింత కూలీల సంఖ్య పెంచడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు శనివారం 110 మంది సోమవారం దాదాపు 85 మంది ఉపాధి పనికి హాజరయ్యారన్నారు రాబోయే రోజుల్లో మరింత ఉపాధి కూలీలు పెంచే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు అడిగిన ప్రతి ఒక్కరికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి ఉపాధి పనులు కల్పించడం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు గ్రామంలో ఐమాక్స్ లైట్లుల మరమంతుల విషయం కాంట్రాక్ట్ దృష్టికి తీసుకుని వెళ్లి మరమ్మతులు చేయించి ఉపయోగం లోకి తీసుకుని రావడం జరిగిందన్నారు గ్రామానికి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడానికి ప్రజల గ్రామ పెద్దల ఉన్నతాధికారుల సహకారంతో పనులు చేయడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు

ఉపాధి కూలి రూ॥ 800 ఇవ్వాలి



ఇటిక్యాల :ఎర్రవల్లి మండల పరిధిలోని కొండేరు గ్రామం లోని ఉపాధి పని తనిఖీ చేసిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఆంజనే యులు ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీల గురించి మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బిజెపి ప్రభుత్వము బడ్జెట్ను తగ్గింపు చేసింది. వ్యవసాయంలో యంత్రాలు రావడం వలన కూలీలకు పనులు దొరకకపోవడం తగ్గింది. ఉపాధిలో ప్రతి కుటుంబానికి 100 రోజుల నుంచి 200 రోజులు పని దినాలు పెంచాలని మరియు నిత్యవసర వస్తువుల ధరలు విపరీ తంగా పెరుగుతున్న దృష్ట్యా ఉపాధిలో రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలి లేదా ఉపాధిలో కొలతలైన రద్దు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభు త్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం వర్షాలు అతి తక్కువ రైతులు వేసిన పంటలను కూడా వర్షపునీరు లేక భూగర్భ జలాలు తగ్గిపోవడం వలన పంటలన్నీ ఎండిపోయాయి.ఇప్పటినుంచి దాదాపుగా ఐదు నెలల పాటుగా వ్యవసాయంలో కూలీలకు పనులు దొరకవు. కాబట్టి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రతి కుటుంబానికి వంద రోజుల నుంచి 200 రోజులు పనులు కావాలని డిమాండ్ చేస్తున్నాము. ఉపాధి కూలీలకు కొలతల ద్వారా కేవలం 272 రూపాయలు మాత్రమే ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చెపుతా ఉంది. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా వర్షాల ప్రభావం చాలా తక్కువ ఉంది. కూలీలకు వ్యవసాయంలో పనులు దొరకడం లేదు. ఈ సందర్భంలో నరేంద్ర మోడీ ప్రభుత్వము జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో కేవలం 83 వేల కోట్ల రూపాయలకే కుదింపు చేసింది. దీని మూలంగా ప్రతి గ్రామ పంచాయతీకి కేవలం దాదాపుగా రెండు లక్షల రూపాయలు మాత్రమే కేటాయింపులు జరిగినట్టు!! అంటే ప్రతి జాబ్ కార్డు. కు 20-25 రోజుల పని దినాలు మాత్రమే చేయాల్సింది వస్తుంది. గత సంవత్సరము 96 వేల కోట్ల రూపాయలు కేటాయించారు. కాబట్టి ఈ ఐదు నెలల పాటు దేశవ్యాప్తంగా కూలీలకు పనులు కల్పించాలంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి బిజెపి ప్రభుత్వం మూడు లక్షల కోట్ల రూపాయల కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఓట్లు వేయించుకొని ఎమ్మెల్యే ఎంపీ అయినవారికి రోజు వేతనము(కూలి) ఎనిమిది వేల నుంచి 14 వేల రూపాయల కూలి ఉంటుంది. మరి ఓట్లు వేసిన కూలీలకు వంద రూపాయల నుంచి 120 రూపాయల వరకే ప్రభుత్వం ఎందుకు కూలి అందజేస్తుంది? కాబట్టి వ్యవసాయ కూలీలకు ఉపాధిలో రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము లేదా కొలతలైన రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వ్యవసాయ కార్మిక సంఘం జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి ఆర్ దేవదాసు, కెవిపిఎస్ జిల్లా నాయకులు వెంకటేష్ కూలీలు ప్రవీణ్, లక్ష్మీదేవి గొల్ల నాగమ్మ ఊరవెల్లి బిసన్న మహేంద్ర నాగన్న తదితరులు పాల్గొన్నారు.

యువరాజుకు ఘనసన్మానం



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో రజిత శివరాజ్ దంపతుల కుమారుడు యువరాజు పోస్టు మాన్ గా ప్రభుత్వం ఉద్యోగం సాధించిన శు భసందర్భంగా ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు ఏసన్న ఆధ్వర్యంలో యువరాజు ను శాలువతో పొలములతో ఘనంగా సన్మానించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువరాజు చిన్న వయసులోనే ఉద్యోగం సాధించడం గర్వకారణమన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్లు బండారి తూము డేవిడ్ .ఎంజీ శివరాజు,.ఎంజీ రజిత ఎంజి నర్సింలుఎంజి లావణ్య. సునంద సాకే భాస్కరు పాస్టర్లు ఏ నరసింహులుప ఆనందు సెల్ అధ్యక్షుడు టిఆర్ఎస్ పార్టీప రాజరత్నం తదితరులు పాల్గొన్నారు

పూర్వ విద్యార్థుల.. ఆత్మీయ కలయిక..!



నర్వ :ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.తను చదువుకునే రోజులు%ొా%చేసే అల్లరి%ొా%స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు%ొా% వారితో కలిసి ఆడిన ఆటలు%ొా%చిన్న చిన్న గ్యాంగ్?లు%ొా% అవన్నీ ఓ మధురమైన క్షణాలు.మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ఇరవై ఐదు ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు.నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇరవై ఐదు ఏళ్ల తీపి జ్ఞాపకాలను స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు.1998-99 విద్యా సంవత్సరం నాటి పూర్వపు విద్యార్థులు ఇరవై ఐదు ఏళ్ల తర్వాత వారు చదువుకున్న పాఠశాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు.వాట్సప్ వేదికగా గత రెండు నెలల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు.అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించారు. .పూర్వపు ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, రామ్ రెడ్డి,భాస్కర్ సింగ్,సత్యనారాయణ రెడ్డి, చెన్నయ్య,ప్రస్తుత ఇన్చార్జి హెచ్‌ఎం రాజేష్,పూర్వపు విద్యార్థులు ఎం శంకర్, వై రాఘవేందర్ రెడ్డి, డి సుదర్శన్,ఎండి రఫీ, హనుమంత్ రెడ్డి,కే వీరేందర్,వెంకట్ రావు, రఘువీర్,ఎం కృష్ణ రెడ్డి, జి వేణు కుమార్,కే మహేష్, బాలరాజు, సుమలత,కవిత, ప్రవీణ, గాయత్రి,జ్యోతి, రాజు, రాములు,సురేష్,వీరేందర్,జీ సురేష్,టి కృష్ణ రెడ్డి, లక్ష్మణ్,శ్రీనివాసులు,రఘువీర్ రత్నమాల, భాగ్యలక్ష్మి,రాధా ,అమృత, మణెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వేయించాలి

క్రిష్ణా : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల వేయించాలని మండల పశు సంవర్ధక శాఖ సిబ్బంది లింగన్న తెలిపారు. జాతీయ పశు వ్యాధి నివారణ పథకం అమలులో భాగంగా మండలంలో హిందుపూర్ గ్రామంలో సోమవారం టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు, మంగళవారం కున్ని, 6వ తేదీన తంగడిగి,7న కుసుమూర్తి తదితర గ్రామాలకు ఈ నెల అఖరుకల్ల పూర్తి స్థాయిలో టీకాలు వేస్తామని తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం

నవతెలంగాణ - గట్టు



మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నాడు జనరల్ సబ్జెక్ట్ బోటనీ పొలిటికల్ సైన్స్ ఒకేషనల్ కెమిస్ట్రీ మొదటి సంవత్సరం నిర్వహించారు 375 మంది గాను 371 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ రెడ్డి డిపార్ట్మెంట్ ఆఫీసర్ కృష్ణ వర్ధన్ తెలియజేశారు